తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
11 మే 2025
పేజీలు : 08



# చలువ పందిళ్ల ఏర్పాటు, గోడలపై చిత్రాలు



**కాళేశ్వరం, మే 10 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా అధికారులు ఆలయ పరిసరాలలో, గోదావరి తీరం వద్ద , పార్కింగ్ ప్రదేశాల వద్ద , భక్తులు సేదతీరే ప్రాంతాల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఆలయ గోడలపై, పరిసర ప్రాంతాల గోడలపై భక్తులకు ఆహ్లాదం కలిగించే విధంగా రమణీయంగా దేవతా మూర్తుల చిత్రాలను వేయిస్తున్నారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు, గ్రామం అంతా పండగ వాతావరణం తలపిస్తుంది.

# దత్తత పేరుతో ఆర్థిక అరాచకం

- **వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు**



**నర్సంపేట, మే 10 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణానికి చెందిన మహిళ కు పిల్లలు లేకపోవడం తో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీకి గత నాలుగు సంవత్సరాల క్రితం అప్లై చేసుకోగా అందులో పని చేసే సిబ్బంది కాసులు లేనిదే పని కాదని చెప్పడంతో ఓ మహిళ మానసికంగా ఇబ్బంది పడుతూ వేదనకు గురై వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి ఫిర్యాదు చేశారు.. నర్సంపేట పట్టణానికి చెందిన ఓ మహిళ 10 నెలల క్రితం రివాల్యుడేషన్ కూడా పూర్తయింది. కానీ ఇప్పుడు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి చెందిన దుమ్మటి రాజు అనే వ్యక్తి నాకు ఫోన్ చేసి నీకు పిల్లలు రావాలంటే నాకు 30వేలు ఇవ్వాలని సదరు మహిళను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ విషయంపై అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కలెక్టర్ కు తన గాథ వ్రాత పూర్వకంగా వినతిపత్రం అందజేశారు.

మహిళ ఇంటికి వచ్చి నువ్వు డబ్బులు ఇస్తేనే నీ అప్లికేషన్ ఉంటుంది లేదంటే దాన్ని ఆన్లైన్లో రిజెక్ట్ చేస్తానని నీకు పిల్లలు రాకుండా చేస్తానని బెదిరిస్తున్నారని మహిళ ఫిర్యాదుల ఆరోపించారు. 9441603963, 8466042932 అను నెంబర్ల నుండి పదేపదే ఫోన్లు చేపించి నీకు పిల్లలు కావాలంటే రాజు సార్ చెప్పినట్టు వినాలి లేదంటే నీకు పిల్లలు రాకుండా చేస్తానని నమ్మబలుకుచున్నాడు మా వ్యక్తిగతమైన ఆస్తులు వివరాలు సేకరించి ఆర్థికంగా ఉన్నారని మరింత డబ్బులు ఇస్తేనే మీ పని సులువుగా అవుతుందని వ్యూహంతో ఆర్థికంగా 30000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇలాంటి సిబ్బంది వల్ల సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పై ఉన్న నమ్మకం పోతుంది. నువ్వు డబ్బులు ఇవ్వకుంటే పిల్లలను నువ్వు మిగతా 2లో..

# 450 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి మే 10 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజి రోడ్ లో నిర్మిస్తున్న 450 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ....బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాలకు 450 పడకల ఆసుపత్రిని,మెడికల్ కాలేజ్ ను మంజూరు చేశారని తెలిపారు. అనంతరం విజిత్ రావు మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కృషి ఫలితంగానే ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగానే మంచిర్యాలకు 450 పడకల ఆస్పత్రి మంజూరు చేశారని ఈ సందర్భంగా నిర్మాణం పనులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు




# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి..

**వరంగల్ ప్రతినిధి, మే10 (జనంసాక్షి):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు.

శనివారం ఏనుమాముల మార్కెట్ యార్డులోని ఎం లను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన వాలీబాల్ పోటీలు

- క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి
- జిఎం దేవేందర్, సీఐ శశిధర్ రెడ్డి

రామకృష్ణాపూర్, మే 10 (జనంసాక్షి): ఆర్ఆర్ మెమోరియల్ ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు సింగరేణి ఠాగూర్ స్టేడియంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మందమర్రి ఏరియా జిఎం దేవేందర్, సీఐ శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు మందుకు, ఇతర చెడు అలవాట్లకు బానిస కాకూడదని



సూచించారు. పట్టణ, గ్రామీణ స్థాయిలో ఉన్న యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని క్రీడలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా నుండి తరలి వచ్చిన క్రీడాకారులను అభినందించి పోటీలను ప్రారంభించారు. మొదటి మ్యాచ్ లో తాళ్ల గురిజాల మామిడిగూడ జట్లు పోటీల్లో తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, వసుధ హాస్పిటల్ ఛైర్మెన్ ప్రశాంత్, క్రీడా కో ఆర్డినేటర్ శివ, పిఈటిలు దుబ్బ శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, కుమార్, రంజిత్, ఈశ్వర చారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు గాండ్ల సమ్మయ్య, విద్యాసాగర్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## దత్తత పేరుతో ఆర్థిక అరాచకం

పెంచలేవని రిపోర్ట్ రాసి పంపిస్తా అంటూ మానసికంగా కృంగతీస్తున్నాడని ఫిర్యాదుల పేర్కొన్నారు. అప్లికేషన్ రిజెక్ట్ చేస్తా అని నన్ను మానసికంగా కృంగదీస్తున్నాడు. మానసికంగా ఇబ్బంది చేస్తూ ఆర్థికంగా అరాచకత్వానికి పాల్పడుతున్న సదరు వ్యక్తిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.





## చికిత్స పొందుతున్న రోగులకు ఎమ్మెల్యే పరామర్శ

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మే 10 (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగా వారిని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు శనివారం పరామర్శించారు. కాగజ్ నగర్ పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన అప్సర్ ఉన్నిసా, అలాగే చింతల మానేపల్లి మండలం లోని బాబాసాహెగర్ గ్రామానికి చెందిన ఎలుములే సంతోష్ లను పరామర్శించి వారికి మెరుగైన మద్యం అందించాలని నిమ్స్ ఆస్పత్రి వైద్యులను ఎమ్మెల్యే హరీష్ బాబు కోరారు.

## ఉపాధిహామీ కూలీలకు అడవుల సంరక్షణ అవగాహన

**సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్**



**మల్హర్, మే 10(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలం పరది మల్లారం గ్రామం లో ఉపాధి హామీ పనులు జరుగు ప్రాంతంలో మల్లారం ఫారెస్ట్ సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్ ఉపాధి హామీ కూలీలకు అడవుల సంరక్షణ గురించి, అడవిలో జరుగు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలు తెలిపారు. అడవులను కాపాడడం మన అందరి భాద్యత అని అన్నారు.అలాగే ఉపాధి హామీ కూలీలకు వాడదెబ్బ గురించి తగిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమం బిట్ ఆఫీసర్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెలో బీసీల జెండాను ఎగరవేస్తాం

**సంజయ్ కుమార్...**

**కడెం, మే 10(జనంసాక్షి) :** ప్రతి పల్లెలో బీసీల జెండాను ఎగరవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ మేలు కొలుపు యాత్ర కడెం మండల కేంద్రానికి చేరుకుంది ఈ సందర్భంగా కడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుండి గద్వాల జిల్లా అలంపూర్ వరకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42 శాతం రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని దేశవ్యాప్తంగా కులగనన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్య ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంతా వాటా నినాదంతో బీసీ మేల్కొలుపు



రథయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం బీసీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సుంకేట పోశెట్టి,చాపర్తి కుమార్, స్థానిక బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో గాయపడిన రామరాజును పరిశీలించిన బండ ప్రకాష్

**వరంగల్ ప్రతినిధి, మే 10 (జనంసాక్షి) :** విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు తుమ్మలపల్లి మహేందర్ సోదరుడు తుమ్మలపల్లి రామరాజు విద్యుత్ అగాథంతో గాయపడి హనుమకొండలోని హాజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించారు. వరంగల్ ములుగు రోడ్ లోని హాజర హస్పటల్ కి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ వచ్చి రామరాజును పరిశీలించారు.గాయాలు తీవ్రంగా ఉండడంతో అజర ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రామరాజుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తాను అండగా నిలబడతానని ఆయన కుటుంబ



సభ్యులకు ధైర్యం చెప్పారు. పరిశీలించిన వారిలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ , తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హన్మకొండ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు బుస్స మల్లేశం , తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి , ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ విద్యార్థుల అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం



**మహబూబాబాద్ బ్యూరో, మే 10(జనం సాక్షి):** మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల యందు 2025 ౨ 26 విద్యా సంవత్సరానికి ముస్లిం మైనారిటీస్ విద్యార్థులు 5 నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్స్ కోసము పాఠశాలలో స్వయంగా దరఖాస్తు చేసుకున్న వెంటనే సీటు కేటాయించబడునని ప్రిన్సిపల్ డాక్టర్. జి. శ్రీనివాసరావు తెలిపినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పరిమిత సంఖ్యలో ఉన్న సీట్ల కోసం,దరఖాస్తుతో పాటు, అడ్మిషన్ కొరకు విద్యార్ది యొక్క టి. సి లేదా రికార్డు షీట్ , ఆదాయము సర్టిఫికెట్ , కులము సర్టిఫికెట్ , జనన ధృవీకరణ పత్రము , బోనాఫైడ్ సర్టిఫికెట్ , విద్యార్ది ఆధార్ , తల్లి తండ్రులు ఆధార్ , విద్యార్ది లేటెస్ట్ పాస్ ఫోటో (05)లలో ప్రస్తుతము వారి వద్ద ఉన్న ఒరిజినల్ చూపి , రెండు జిరాక్స్ సెట్ లు ఇచ్చి సీట్ పొందవచ్చును. ముందుగా వచ్చిన వారికి ముందుగా సీటు కేటాయించ బడునని అన్నారు.

## మామిడిగూడెంలో రామాలయం నిర్మాణ భూమి పూజ



**గంగారం మే 10 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మామిడి గూడెంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భూమి పూజ నిర్మాణ స్థలాన్ని దాతగా ఇచ్చిన జనగం లక్ష్మి హనుమయ్య కుటుంబం, ఇలాంటి గొప్ప గుడి నిర్మాణానికి స్థలం ఇచ్చినందుకు గౌరవంగా ఉందని కుటుంబ సభ్యులు రామారావు, సురేష్ అన్నారు.

## నూతన ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**లక్సెట్టిపేట మే 10 (జనంసాక్షి) :** లక్సెట్టిపేట మున్సిపాలిటీలో పర్యటించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు, లక్షెట్టిపేట లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల కళాశాల పనులను అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరానికి పాఠశాల కళాశాల భవనాన్ని వినియోగం లో తెచ్చి విద్యార్థులకు అందిస్తామని ఎక్కడా కూడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు ఆసుపత్రి ప్రారంభం కూడా త్వరలోనే ఉంటుందని తెలిపారు... కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నే పేదల ప్రభుత్వం అని,విద్య వైద్యం లో పేదలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకట నరసింహ గిరి ప్రదక్షణ విజయవంతం చేయాలి

**లక్షెట్టిపేట మే10 (జనంసాక్షి) :** లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని మోదెల రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర గుట్ట గుహలోని రాతి శిలపై శంక చక్రములు పట్టెనామాలతో స్వయంభూవుగా వెలసిన వెంకటేశ్వర స్వామి మందిర నిర్మాణం అభివృద్ధి చేయుటకై భక్తులచే తేది ఈ నెల పన్నెండు తారీకున సోమవారం రోజున ఉదయం 9-15 నిలకు "గిరి ప్రదక్షణ" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ గిరి ప్రధక్షణకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ వారు కోరారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి స్వయంభూవుగా వెలసి 300 సంలు అయిందని, శ్రావణ, కార్తీక మాసములయందు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, వారి మ్రొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. కరువు కాటకాలు ఏర్పడి వర్షాలు లేనప్పుడు రైతులు కప్పతల్లి ఉత్సవాలు, వరదపాయసం వేంకటేశ్వర స్వామికి భక్తితో సమర్పించుకునే వారని,స్వామివారి కృపచే సకాలములో వర్షాలు పడి అత్యధికంగా పంటలు పండుతాయాని, 2018 సం.లో ఈ వెంకటేశ్వర గుట్టకు 6 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం గుట్టపైన చదును గావించి మైదాన ప్రాంతంగా తీర్చిదిద్దినమని 2021 సంలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర నరసింహస్వామి దేవాలయంగా ఎండోమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ గావించదమైనదని తెలిపారు.

## ప్రగతిచక్రం అవార్డులు
# అందుకున్న డిపో ఉద్యోగులు



**నర్సంపేట మే 10 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రిజియన్ మేనేజర్ విజయభాను ఆధ్వర్యంలో నాల్గవ త్రైమాసిక ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం తొర్రూర్ డిపో లో నిర్వహించడం జరిగింది. నర్సంపేట డిపోకి చెందిన ఉద్యోగులు హరిసింగ్, ఎన్ ఎన్ రావ్, ఎస్ ఎస్ పాణి,పి వి రావ్, మహేష్‌లు ఇందన పొదుపు మరియు ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిడిపో ఆధా యానికి కృషి చేసినందుకు ఆర్ ఎం.మెమెంటో మరియు క్యాష్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ మాట్లాడుతూ అవార్డులు అందుకున్న డిపో ఉద్యోగులకు ప్రత్యే క అభినందనలు తెలియజేసి మిగతా ఉద్యోగులు కూడా వీరిని ఆద ర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూ టీ. ఆర్ ఎం. ఓఎంభానుకిరణ్, మహేష్ కుమార్, డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఎంఎఫ్ ప్రభాకర్. మరియు సేఫ్టీ వార్డెన్ బాబు .మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 12న మంత్రి సీతక్కచే కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మే 10(జనంసాక్షి):** కొమ రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని చింతల మానే పెల్లి మండలం డబ్బా గ్రామంలో ఏర్పాటుచేసిన కొమరం భీ మ్ విగ్రహావిష్కరణకు పంచాయత్ రాజ్, గిరిజన సంక్షేమ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఈనెల 12 న వస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు ఉమా మహేష్ తెలిపారు. శనివారం కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్, తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బెజ్జూర్ మండల అధ్యక్షులు కొ డప విశ్వేశ్వర్, జునగరి శేఖర్, కొండ శంకర్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ఎంపీడీఓ కోట ప్రసాద్

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మే 10 (జనంసాక్షి):** పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసు కుంటున్నట్లు కాగజ్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ హెచ్చరించారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఎన్జీవోస్ కాలనీలో పారిశుద్ధ్య పనుల గురించి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవోస్ కాలనీలో ఆర్ అండ్ బి రహదారి పైకి మురికి నీరు వస్తుండగా ము రికి కాలువ తవ్వించి సమస్యకు పరిష్కారం చూపారు. అలాగే రోడ్ల పైన చెత్తాచెదారం వేయకూడదని వ్యాపారులకు ఎంపీడీవో ప్రసాద్ సూచించారు. పారిశుధ్యాని నిర్లక్ష్యం వహించే వారికి నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఈ నెల 11న భారీ ర్యాలీ

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ఏటూరునాగారం, మే 10(జనంసాక్షి):** ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలు పెట్టిన ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఈ నెల 11వ తేదీన భారీ ర్యాలీ చేపట్ట నున్నట్టు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తెలపడం జరిగింది. ఆది వారం నాడు సాయంత్రం 3 గంటలకు ఏటూరునాగారం లోని అమరవీరుల స్తూపం నుండి ఓడవాడ అభయ ఆంజనేయ స్వా మి గుడి వరకు సాగనున్న ఈ ర్యాలీకి కాకులమర్రి లక్ష్మణ్ బా బు నేతృత్వం వహించనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సిందూర్‌ను ప్రతిఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని లక్ష్మణ్ బాబు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మన తెలుగు బిడ్డ మన వీర సైనికుడు మురళి నాయక్ మన దేశం కోసం యుద్ధం చేసి వీర మరణం పొందాడు వారికి నివాళులు అర్పిస్తూ, అందులో భాగంగా భారత సైన్యానికి మద్ద తుగా నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజలు, కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా యువత పెద్ద ఎత్తున తరలి రావాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు.

# భారత సైన్యానికి విజయం చేకూర్చాలి : పొడిచేటి రామచంద్రాచార్యులు



**మంగపేట మే10 (జనంసాక్షి):** భారతదేశం, పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న ఆపరే షన్ సింధూర్ యుద్ధంలో భారత సైన్యం విజయం చేకూర్చాలని అలాగే సైనికులు ఆ యురారోగ్యాలతో ఉండాలని మల్లూరు క్షేత్ర ం శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్ర హ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహిం చిన సుదర్శన హోమంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ విశ్రాంత ప్ర ధాన అర్చకులు పొడిచేటి రామచంద్రాచా ర్యులు భారత సైన్యానికి విజయం చేకూర్చా లని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం సుభిక్షంగా ఉండాలని అలాగే యుద్ధంలో సైనికులకు ఎటువంటి అపాయాలు కలగ కుండా విజయం చేకూర్చాలని ఆ భగవం తుడి ఆశీస్సులు పూర్తిగా భారత సైనికుల పై ఉండి వారు ఆయురారోగ్యాలతో యుద్ధంలో విజయం చేకూర్చాలని పూజా కార్యక్రమా లను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శ్రీసీతారామచం ద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు అమర వాది మురళీకృష్ణమాచార్యుల, అమర వాది రామ నరసింహచార్యులు, శ్రీ పెరంబు దూ ర్ మదన మోహనాచార్యులు, మణిదీపా చార్యులు, శ్రీమాన్ రామచంద్రాచార్యులు, అభిరామాచార్యులు, కారంపూడి విరించి చా ర్యులు, మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆల య ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖ ర్ శర్మ, అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు, ముక్కామల వెంకట నారాయణ శర్మలు పూజల్లో పాల్గొన్నారు.

# సమ్మెను జయప్రదం చేయండి



**రామకృష్ణాపూర్, మే 10 (జనంసాక్షి):** 44 గా ఉన్న కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 20 వ తేదీన తల పెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్పిలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. కనీస వేతన చట్టం అమలు, 8 గంటల పని దినం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి బ్లాకుల వేలం పాటను వెనక్కి తీసుకోవాలని, బొగ్గు బావులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఓపెన్ కాస్ట్ ల పేరుతో సింగరేణినీ అమ్మాలని చూస్తే కార్మిక వర్గం కన్నెర్ర చేస్తుందని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, ఫిట్ సెక్రటరీ ఆయుధాల శ్రీనివాస్, ట్రెజరర్ ఐలయ్య, అలవాల సంజీవ్, పంగ మల్లేష్, ఎండీ అమీర్, వెంకటేష్, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో బాంబుస్క్వాడ్
# పోలీసుల విస్తృత తనిఖీలు



**కాళేశ్వరం, మే 10, (జనంసాక్షి):** సరస్వతి పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానానికి ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉండడంతో కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని బాంబు స్క్వాడ్ టీం చే మెటల్ హెూల్డింగ్ మెటీరియల్ డిటెక్టర్(HHMD) పరి కరాలతో బాంబు స్కాడ్ టీం, రోడ్డు ఓపెనింగ్ పార్టీ(ROP) కాళేశ్వరం ప్రధాన రహదారి పై విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.

## దృష్టి రథం ప్రారంభించిన : అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి:మే 10(జనంసాక్షి):** గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో దృష్టి రథంను మాజీ ఎమ్మెల్యే ఎంసిఆర్‌సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. శనివారం రోజున భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ కొత్తకొండ గ్రామాలలో ఐకాన్ శరత్ మ్యాక్స్ విజన్ సెంటర్,ముల్కనూర్ సొసైటీ ఆధ్వర్యంలో దృష్టి రథం కార్యక్రమం ను ప్రారంభించిన అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్య లతో బాధపడేవారు సంఘం పరిధిలో ఉన్న ముల్కనూర్ పట్టకుండా లో ఏర్పాటు చేసిన రిజైన్ సెంటర్లను వినియోగించుకొని కంటి సమ స్యలపై అవగాహన పొందాలని కోరారు. ఐకాన్ కార్యదర్శి డాక్టర్ స్వప్న సమంత మాట్లాడుతూ వారికి సాంకేతిక పరికరాలతో ఉత్తమ మైన వైద్యం అందించడానికి వైద్యులు కృషి చేయాలని కంటి సమస్య లపై బాధితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శరత్ బాబు,డాక్టర్ సంజన జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సభ్యులు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**బెల్లంపల్లి, మే 10(జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మం డల కేంద్రంలో శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశా నుసారం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ నెన్నెల మండల కేంద్రంలోని జాపతి స్వామి చౌరస్తా నుంచి కుశ్నపల్లి రోడ్డు బిరుదు తిరుపతి ఇంటి వరకు 420 మీటర్ల సీసీ రో డ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే వినోద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రం గాల్లో దూసుకుపోతుందని అన్నారు. ప్రతిఏటా వర్షాకాలం ప్రమాదాల కు కారణం అవుతున్న ఎర్రవాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారం భం అయ్యాయని అన్నారు. గత బంగారు తెలంగాణ పాలనలో అప్పు లే తప్ప అభివృద్ధి కానరాలేదని అన్నారు. గత పదేళ్లలో చేయలేని అభి వృద్ధిని ఎమ్మెల్యే గడ్డంవినోద్ చేసి చూపించారని అన్నారు. ఈకార్యక్ర మంలో గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్, తాజామాజీ ఉప సర్పంచ్ పుప్పాల అంజన్న, గడ్డం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు అవివేకం

• కాంగ్రెస్ యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్



**మల్హర్, మే 09(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉనికికోసం కిషన్రావుపెల్లి రోడ్డు గురించి మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కిషన్రావుపల్లి రోడ్డు నిర్మాణం కోసం మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ నాయకులు చేసే అసత్య ఆరోపణలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కిషన్రావుపెల్లి అటవీ మార్గానికి పుట్ట మధు ఎందుకు క్లియరెన్స్ ఇప్పించలేదో సమాధానం చెప్పకుండా బిఆర్ఎస్ నాయకులు అవివేకంగా మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ నాయకులపై చిల్లర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు అనేక మంది పేదలు సన్నబియ్యం తింటుంటే ఓర్వలేక లేనిపోని ఆరోపణలతో బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఊసరవెల్లిల రంగులు మార్చే నాయకులు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. మీ జీవితాలే కాంగ్రెస్ పార్టీ నుండి మొదలయ్యాయనే విషయాన్ని గుర్తుచేసుకోవాలిని ఘాటుగా విమర్శించారు. పుట్ట మధు మెప్పు కోసం కాంగ్రెస్‌ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజ సమ్మయ్య, రమణారెడ్డి, సదయ్య, పోలం రవి, శేఖర్, వేణు, సమయ్య, సారయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం

**మంగపేట మే10(జనంసాక్షి):** మండలంలోని నరసింహాసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బెల్లి కుమార్ ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లాశాఖ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు (లక్ష్మణ్‌రావు) బెల్లికుమార్ కుటుంబానికి 20వేల రూపాయలను పంపగా శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మృతుని నివాసానికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, మండలశాఖ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధన లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా బిఆర్టియు అధ్యక్షులుఎస్కె కూర్బన్‌అలీ, మేడారం మాజీ డైరెక్టర్, చిలకమర్రి రాజేందర్, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి పాల్గొన్నారు.

# నేడు మంత్రి శ్రీధర్ బాబు రాక



**కాళేశ్వరం,మే 10(జనంసాక్షి):** ప్రముఖ త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరంలో జరిగే సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనులను సమీక్షించేందుకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదివారం కాళేశ్వరం వస్తున్నట్టు జిల్లా అధికారులు తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు కాళేశ్వరం కాళేశ్వరం విచ్చేసిన ఆయన పుష్కర పనులు వేగవంతం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. అయినా పనులు పూర్తి కాకపోవడంతో ఆదివారం మరోసారి క్షేత్ర పర్యటనకు వస్తున్నట్టు సమాచారం.

## సమీపంలోకి పుష్కరాలు... పూర్తికాని అభివృద్ధి పనులు





**కాళేశ్వరం, మే 10,(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టిన సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కావడం లేదు. నాలుగు రోజులలో పుష్కరాలు సమీపిస్తుండడంతో జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, మంత్రి శ్రీధర్ బాబులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు, కాంట్రాక్టర్లకు త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పనులు నత్త నడకనే కొనసాగుతున్నాయి. శనివారం నుండి అధికారులంతా కాళేశ్వరంలోనే ఉండి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారుల హడావుడి తప్ప పనుల పూర్తి అయ్యే సూచనలు కనబడడం లేదు. పుష్కరాల ప్రారంభం రోజున ముఖ్యమంత్రి వస్తుండడంతో త్వరగా పనులు పూర్తి చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# గోదావరి ప్రాణహిత సరస్వతి సంగమ క్షేత్రం కాళేశ్వరం

**కాళేశ్వరం ,మే 10(జనంసాక్షి):** స్కంద పురాణ అంతర్గత కాళేశ్వర ఖండం ప్రకారం కాళేశ్వర ఆలయ విశిష్టత గురించి ఎన్నో విషయాలు వర్ణించబడ్డాయి. పూర్వం సత్యలోకంలో బ్రహ్మ సభలో గోదావరి, గంగా కొలువు దీరి ఉన్నపుడు నారద మహర్షి అక్కడకు వచ్చి వారిని చూసి మీ ఇద్దరిలో ఎవరు గొప్పో వారికి నా నమస్కారాలు అని అన్నాడు. అపుడు ఆ ఇద్దరి మధ్య నేనే గొప్ప అనే వివాదం చెరేగింది. అప్పుడు గోదావరి నేను బ్రాహ్మణుడైన గౌతముని పుత్రికను గనుక నేనే గొప్ప అని అంది. అందుకు గంగ రాజు అయిన భగీరథని పుత్రిక అయినప్పటికీ గంగా తీరంలో కాశీలో మరణిస్తే ముక్తినిచ్చే విశ్వేశ్వరుడు ఉన్నాడు కనుక నేనే గొప్ప అని అంది. గోదావరి ఆ మాటకు ఓర్చుకోలేక శివుని గూర్చి తపస్సు చేసింది. శివుడు ప్రత్యక్షమై దర్శించినంత మాత్రాన ముక్తినిచ్చే ముక్తేశ్వరుడుగా స్వయంభువై జ్యోతిర్లింగంగా గోదావరి ఒడ్డున కాళేశ్వరంలలో అవతరించాడు. ఆయన



ను దర్శించి పాపాత్ములు అందరూ ముక్తిని పొందారు. అప్పుడు నరకలోక అధిపతి అయిన యముడు నరకానికి ఎవరూ రావట్లేదని శివుని వేడుకున్నాడు. అప్పుడు శివుడు తన పక్కన దక్షిణ భాగంలో యమునితో కాళేశ్వర లింగాన్ని ప్రతిష్టింపచేసాడు. కాళేశ్వర లింగాన్ని దర్శించి ఆ తర్వాత ముక్తేశ్వర లింగాన్ని దర్శించిన వారికి ముక్తి లభిస్తుందని వరం ఇచ్చాడు. ఇలా ఒకే పానపట్టంపై రెండు శివలింగాలు దర్శనమిస్తున్నాయి. ముక్తేశ్వర లింగానికి రెండు నాసిక



రంధ్రాలు ఉండడం ఇక్కడ విశేషం. శివునికి అభిషేకించిన జలం ఆ నాసిక రంధ్రాల ద్వారా అంతర్వాహినిగా వెళ్లి త్రివేణి సంగమంలో కలుస్తాయి. త్రివేణి సంగమంలో కలిసిన ఈ జలాన్ని సరస్వతీ నదిగా, అంతర్వాహినిగా పరిగణిస్తారు. దీంతో ఇక్కడ ఈ సంవత్సరం మే 15 నుండి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు అత్యంత వైభవోపేతంగా జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని చెల్పూర్ రామాలయంలో పూజలు



**గణపురం,మే 10 (జనంసాక్షి):** మండలంలోని చెల్పూర్ రామాలయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో పహల్గంలో పాకిస్తాన్ ప్రేరిపిత తీవ్రవాదుల దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని భారత సైనికులకు దేశ ప్రజలు క్షేమంగా ఉండాలి పాకిస్తాన్ ఉగ్రవాదులును మట్టుబెట్టే క్రమంలో వారికీ ఆయురారోగ్యాలు కలగాలని రామాలయం ప్రధాన అర్చకులు గోవర్ధనసాయి ఆచార్యతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయ స్వామి మాలదారులు, దుగ్గిశెట్టి పున్నం చందర్, చందా అశోక్, లక్కం రవి, మెరుగు శ్రీకాంత్, గజ్జెల హరీష్, రాచమళ్ళ కుమార్, లక్ష్మి వరప్రసాద్, మున్నా, గౌడ శ్రీను అనూష పాల్గొన్నారు.

# పొదుపు సంఘం 31వ వార్షికోత్సవం ప్రతి మహిళా పొదుపులో కృషి చేయాలి

**నర్సంపేట. మే10 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని నెహ్రు నగర్ 8వ వార్డు నందు కళాభారతి మహిళా పొదుపు సంఘం నెహ్రూ నగర్ కార్యాలయం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైస వసంతకుమారి 31వ వార్షిక మహెూత్సవం నిర్వహించగా సభ్యులు 592 మంది మహిళలు ఉండగా ముఖ్య అతిథులుగా సమితి అధ్యక్షులు లింగాల శ్రీదేవి ఉపాధ్యక్షులు పోవు రమాదేవిలు పాల్గొనగా సకృతి సాగర సంగం సృష్టికర్తలు శ్రీమతి శశి రాజా గోపాలన్ కీర్తిశేషులు శ్రీమతి డిపి ఇందిరా కీర్తిశేషులు డిపి వసుంధర ఇలా చిత్రపటాలకు పుష్పాలు టెంకాయలు జ్యోతులు వెలిగిస్తూ సకృషి సహకార పాటతో ప్రతి మహిళ యందు పొదుపు చైతన్యం వెలుగుపరుస్తూ గతంలో చనిపోయిన సభ్యులకు ఒక నిమిషం మౌనం పాటించగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంఘంలో ప్రతి మహిళ సభ్యురాలు పొదుపు అప్పులు, సకాలంలో నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణ పద్ధతిలో సంఘానికి చెల్లిస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అప్పు తీసుకున్న మహిళతో నలుగురు సభ్యులు పూర్తి బాధ్యతగా అప్పు సంఘానికి చెల్లె విధంగా చూస్తూ నియమ నిబంధనలు





గుర్తుచేశారు సంఘంలో మార్గదర్శకులుగా 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని రావుల సుశీల గుర్రపు అరుణకు సమితి నుండి సంఘం లావాదేవీలు సరి చేయగా అధ్యక్షులు పాలకవర్గం చేతుల మీదుగా శాలువా పుష్పగుచ్చలతో సన్మానిస్తూ నగదు అప్పజెప్పడం జరిగింది తదుపరి ఎన్నికల అధికారి వలస శారద సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఆవుల విజయలక్ష్మి ఉపాధ్యక్షులుగా కాజీపేట అనిత ఎన్నుకోబడడం అభినందిస్తూ సంఘంలో రెండు కోట్ల 50 లక్షల 25 వేల 322 రూపాయలు సంఘనిదిగా ఉండగా సభ్యులను అభినందిస్తూ సంఘం ముందు ముందు ఇంకా అభివృద్ధి బాటలో ఉండాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మైస వసంత కుమారి ఆవుల విజయలక్ష్మి కాజీపేట అనిత బండారి అనిత మంద అనిత ఆకారపు మంజుల ముత్యం కవిత ధాన్యం పద్మావతి దూలం సుజాత కొత్త సింధూర జట్టబోయిన సరిత ఘణకులు మల్లెల సుభాషిని వంగ పండ్ల కృష్ణవేణి అతిథులుగా ఇతర సంఘాల అధ్యక్షులు ఘనకులు శ్రీదేవి రమాదేవి శారదా తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న కృష్ణంరాజు



**ఖానాపూర్ రూరల్ 10 మే(జనంసాక్షి):** ఖానాపూర్ మండలం దిల్వార్‌పూర్ గ్రామానికి చెందిన కొత్తూరు మమతకు వివాహం నిశ్చయం అయ్యింది మమతకు తల్లీదండ్రులు లేక పోవడంతో ఆమె మేనత్త సంరక్షణలో ఉంటుంది. నిరుపేద కుటుంబానికి చెందిన మమత వివాహానికి ఓకెఆర్ ఫౌండర్ ఒడ్డెపల్లి కృష్ణంరాజు ఖానాపూర్ వాస్తవులు వారి కుటుంబానికి శనివారం వారి గృహానికి వెళ్లి పుస్తె, మట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో ఓకెఆర్ మిత్ర బృందం, గ్రామస్థులు, పాల్గొన్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖులు, శ్రేయోభిలాషులు కృష్ణం రాజును అభినందించారు.

## మురుగు నీటిలో మంచినీటి పైపులైన్





**కాళేశ్వరం, మే 10,(జనంసాక్షి):** ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాల కు విచ్చే భక్తులకు త్రాగు నీటికోసం అధికారులు గోదావరి వద్ద ప్రధాన రహదారికి పక్కన మంచి నీటి నల్లాలు ఏర్పాటు చేశారు. అయితే ఈ మంచి నీటికోసం వేసిన పైపు లైన్ మురుగు నీటి నుండి వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ మంచి నీటి పైపు లైన్ లీక్ అయ్యి అందులోని మురుగు నీరు వెళితే ఆ నీళ్లు త్రాగి భక్తులు రోగాల బారిన పడే అవకాశం ఉంది. ఆ ప్రదేశంలో మురుగునీరు కూడా రోడ్లపైకి వచ్చి చేరుతుంది. గ్రామపంచాయతీ అధికారులు కానీ, నిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న జిల్లా అధికారులు కానీ ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి నుంచి మంచినీటి పైపులైన్ తొలగించి మురుగునీరు రోడ్డుపైకి చేరకుండా చూడాలని కోరుతున్నారు.

## పలు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది

- వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి, మే 10 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. దుగ్గొండి మండలంలోని రేపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోర్తాల శ్రీనివాస్ - సునీతల కుమారుడు సునీల్ -శ్రీజ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. రేబల్లె గ్రామానికి చెందిన మైదం రవి - సునీత కుమారుడు నాగరాజు - జయశ్రీ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దీవించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, మండల పార్టీ నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఇంచార్జి ఊరటి రవి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు కల్పతరువు విజయలక్ష్మి

- రాష్ట్ర స్థాయిలో మూడు సార్లు ఉత్తమ అవార్డు గ్రహీత





**నిర్మల్ బ్యూరో, మే10,(జనంసాక్షి):** జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారిని విజయ లక్ష్మి జిల్లాలోని మహిళా సంఘాలను చైతన్య పరుస్తూ, ఆర్థికంగా నిలదిక్కుకొనేందుకు ప్రభుత్వం అందించే బ్యాంకు రుణాలు ఇప్పిస్తూ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తుంది. మహిళా స్వయం సహాయక సంఘు సభ్యులకు బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి రుణాలు అందజేస్తూ మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, సెర్ప్ సమన్వయంతో ప్రతీయేటా బ్యాంకు రుణాలు అందజేయాడంతో పాటు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లింపులు చేయించేలా మహిళలకు కింది స్థాయి ఉద్యోగులచే అవగాహనా కల్పిస్తున్నారు, క్షేత్ర స్థాయిలో డిపిఎమ్, ఎపిఎమ్, జిల్లా సమాఖ్య అధ్యక్షులతో మహిళలకు సమావేశాలు నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. మహిళా సంఘాలకు లక్ష నుంచి 20లక్షలవరకు బ్యాంక్ రుణాలు ఇప్పించేందుకు జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారులు సంబంధిత అధికారులతో సంప్రదించి రుణాలు ఇపించునున్నారు. బ్యాంకు నుంచి రుణాలు పొందిన సభ్యులతో చిన్న తరహాపరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నారు, నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్, దస్తురాబాద్, కడెం, తదితర మండలంలోని మారుమూల గ్రామల్లో కూటిర పరిశ్రమలు, కూరగాయలు సాగుచేయడం, నాటుకోల్లు, చేపల పెంపకం, టైలరింగ్, తదితర చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నారు, అంతేగాకుండా నెలవారీ రుణాలు చెల్లింపజేస్తూ, పొదుపు రూ,, బ్యాంక్‌లో జమచేయించేలా ఎప్పటికప్పుడు మహిళలకు సూచనలు చేస్తున్నారు. జిల్లాలో ఆమె చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్నారు, ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, సెర్ప్ సీయివో దివ్య దేవరాజన్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ప్రశంస పత్రం, జ్ఞాపికను అందుకున్నారు. మూడవ సారి రాష్ట్ర స్థాయి అవార్డులు నిర్మల్ జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖధికారి విజలక్ష్మికి వరించడంతో ఆశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, హార్షం వ్యక్తపరుస్తున్నారు.

# మల్లూరు క్షేత్రంపై వైభవంగా ధ్వజారోహణం

- నేడు సాయంత్రం నరసింహుడి ఎదుర్కోలు, గరుడవాహన సేవ





**మంగపేట మే10(జనంసాక్షి):** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం మల్లూరు క్షేత్రంపై భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు అమరవాది మురళీ కృష్ణమాచార్యుల బృందం ఆధ్వర్యంలో మల్లురు క్షేత్రంపై ఉదయం 9 గంటలకు అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గరుడ పటలేఖనాన్ని స్వామివారి ధ్వజస్తంభంపై నిలిపి ధ్వజారోహణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గరుడ ప్రసాదాన్ని సంతానం లేక బాధపడుతున్న దంపతులకు అందజేశారు. ఉందయం 10 గంటల నుండి సుదర్శనహోమం, మూలమూర్తులకు తైలాభిషేకాన్ని వంటి కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి సమస్త దేవతలను ఆహ్వానించడం, భేరిపూజ, బలిహరణ, నివేదన, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను యాజ్ఞకులు అమరవాది రామ నరసింహాచార్యులు, శ్రీపెరంబుదూరు మదన మోహనాచార్యులు, మణిదీపాచార్యులు, శ్రీమాన్ రామచంద్రాచార్యులు, అభిరామాచార్యులు, కారంపూడి విరంచిచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకట నారాయణ శర్మ, రాజీవ్ శర్మ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు యర్రంగారి సురేష్, ఆలయ సిబ్బంది నేతాని



సీతారాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పుల్లయ్యలు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- పైళ్ల ఆశయ్య చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్





**మంచిర్యాల ప్రతినిధి మే 10(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని పైళ్ల ఆశయ్య చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలోని చార్వక హాల్ నందు శనివారం నాడు కామ్రేడ్ దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ఆశయ్య కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, ప్రజలు, రైతులు ఆదివాసి గిరిజనులపై పెద్ద ఎత్తున దాడిచేస్తుందని, ఉపాధి కూలీలకు రేట్లు పెంచడం లేదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. ఆదివాసి గిరిజన పేదలు సాగలోన భూములకు హక్కు పత్రాలు లేవు. ఆయా వృత్తులు చేసుకునేటువంటి ప్రజలందరికీ సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరట్లు, పెట్టబడుదారులకు అనుకూలంగా ఈ లేబర్‌కోడ్‌లు తెచ్చింది. కార్మికుల హక్కుల రక్షణకై జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌లో ప్రజా సంఘాలన్నీ మద్దతూ తెలియజేస్తున్నాయి. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సంకె రవి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, కనికారపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, రజక సంఘం జిల్లా కార్యదర్శి పైరాల రాములు, ఆదివాసీ గిరిజన సంఘం ఎర్మ పున్నం, వృత్తిదాల సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు, ఆదివాసీ సంఘం నాయకులు మల్లీశ్వరి, ఎస్కే అబ్దుల్లా సమ్మక్క, రమేష్, గోమాస ప్రకాష్ జిల్లా సీఐటీయు ఉపాధ్యక్షులు, దూలం శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, అంబటి లక్ష్మను సిఐటియు జన్నారం మండల కన్వీనర్, కొమ్ముల రజిత, రాజమణి, లలిత, తదితరులు పాల్గొన్నారు.